క్లుప్తంగా

మానవత్వం చాటుకున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



క్షతగాత్రులను పరామర్శిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సైదాపురం(వెంకటగిరి): పట్టణంలోని పాలకేంద్రం సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో కింద పడి దంపతులు గాయపడ్డారు. అటు వైపుగా డక్కిలికి వెళుతున్న వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో దంపతులు గాయపడిన విషయం గుర్తించి, వారిని పరామర్శించి, హుటాహుటిన చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించే ఏర్పాట్లు చేపట్టారు. ఆయన అనుచరులు క్షతగాత్రులను వాహనంలో ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని స్థానిక సీహెచ్‌సీ వైద్యులను ఫోన్‌లో ఆదేశించారు.

గీతా మందిరానికి విరాళం



విరాళం అందజేస్తున్న దాత

దొరవారిసత్రం: మండలంలోని పోలిరెడ్డిపాళెం పరిధిలోని శ్రీకృష్ణ పరమాత్మ గీత మందిరానికి నెలబల్లి గ్రామానికి చెందిన నాగరాజు, సుధ దంపతులు మంగళవారం రూ.10,116 విరాళంగా అందజేశారు. తమ కుమారుడు మునిబాబు జన్మదిన సందర్భంగా గీత మందిరానికి విరాళం అందజేసినట్లు దాత తెలిపారు. కార్యక్రమంలో సుందరయ్యస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి



పనులను పరిశీలిస్తున్న ఏపీఓ గిరిబాబు

చిల్లకూరు: ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని, అందుకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఏపీఓ గిరిబాబు సూచించారు. మండలంలోని బూదనం చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ పాండ్‌లో చేపట్టిన పూడిక తీత పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు వ్యవసాయ పనులు ఉన్నందున తక్కువ సంఖ్యలో పనులకు వస్తున్నారని, వ్యవసాయ పనులు 90 శాతం పూర్తి అయినందున ఇకపై ఉపాధి పనికి వచ్చే కూలీల సంఖ్యను బాగా పెంచి, వారికి అవసరమైన పనులు గుర్తించాలన్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు



ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన బోర్డు

చిల్లకూరు: మండలంలోని తూర్పుకనుపూరు ముత్యాలమ్మ ఆలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో మంగళవారం రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. త్వరలో ముత్యాలమ్మ జాతర జరగనున్న నేపథ్యంలో ఆలయం చుట్టూ ఉన్న ప్రభుత్వ భూముల్లో తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు పంచాయతీ అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ, పంచాయతీ స్థలాలు ఆక్రమణలకు గురి కావడంతో కొంత వివాదం నెలకొంది. దీంతో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు చర్యలు చేపట్టారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



చిరుధాన్యాల ప్యాకెట్లను ప్రదర్శిస్తున్న కేవీకే శాస్త్రవేత్త గోవిందరాజులు, అధికారులు

వెంకటగిరి రూరల్: చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని కేవీకే శాస్త్రవేత్త అన్నారు. వెంకటగిరిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రధాన శాస్త్రవేత్త గోవిందరాజులు ఆధ్వర్యంలో మంగళవారం చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిరు ధాన్యాలు తరచూ ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉండవచ్చని తెలిపారు. అనంతరం రైతులకు చిరుధాన్యాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిసోర్సు పర్సన్ జీ శిరీష, శాస్త్రవేత్తలు విజయశ్రీ, మధుమతి, ఏడీఏ నాగార్జున సాగర్, ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం షణ్ముగం, తిరుపాల్, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శం



నాయుడుపేటటౌన్: రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

నాయుడుపేటటౌన్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ఎంపీడీఓ ఏ ప్రేమ్‌రాజ్ అన్నారు. మండలంలోని కూచివాడ సచివాలయం వద్ద మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని అధికారులు వైద్యులతో కలసి ఆయన ప్రారంభించారు. కూచివాడ సచివాలయం పరిధిలోని రోగులతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వ్యాధిగ్రస్తులు పరీక్షలు చేయించుకుని, మందులు తీసుకున్నారు. శిబిరంలో మొత్తం 318 మంది పరీక్షలు చేయించుకున్నారు. అలాగే కంటి వెలుగు పథకం కింద 17 మందికి కళ్ల అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక వైద్యనిపుణులు వికాస్, శంకరయ్య, గైనకాలజిస్ట్ డాక్టర్ తనూజ, డాక్టర్ పునర్వి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ వెంకటగోపాల్, డాక్టర్ మేరీ, డాక్టర్ సుకన్య తదితరులు పాల్గొన్నారు.

ఏకొల్లుల్లో జగనన్న ఆరోగ్య సురక్ష

దొరవారిసత్రం: ఏకొల్లులో మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టు పక్కల గ్రామాల నుంచి విచ్చేసిన రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేశారు. అలాగే దృష్టిలోపం ఉన్న వారి పరీక్షలు చేసి, కళ్ల అద్దాల కోసం రెఫర్ చేశారు. కార్యక్రమంలో డీవీ సత్రం వైద్యాధికారి చైతన్య, డాక్టర్లు చంద్రకళ, సీఫీన్‌నవీన్, వీరభద్రయ్య, ఏఓ లలిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

ఓజిలి: జగనన్న ఆరోగ్యసురక్ష రెండో విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని ఆర్మేనిపాడులో మంగళవారం ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సురక్ష కార్యక్రమం వరమన్నారు. పేదలకు అన్నిరకాల వైద్యపరీక్షలు చేసి, మందులు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. సర్పంచ్ పోలయ్య, ఎంపీటీసీ సభ్యులు రఘురామరాజు, వైద్యులు మాధవ్, ఈఓపీఆర్డీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉచిత వైద్యసేవలు

రాపూరు: జగనన్న ఆరోగ్య సురక్షక కార్యక్రమంతో పేదలకు పలు రకాల వైద్యసేవలు ఉచితంగా అందుబాటులోకి వచ్చాయని వైద్యురాలు సుదర్శనమ్మ అన్నారు. రాపూరు మండలం గుండవోలులో మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పేదలకు ఇంటి వద్దే ఉచిత వైద్యం అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతోనే సీఎం జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు మమత, నజ్మ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం

పెళ్లకూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని సర్పంచ్ చిత్ర అన్నారు



రాపూరు: రోగిని పరీక్షిస్తున్న సుదర్శనమ్మ

మంగళవారం పునబాక సచివాలయ ప్రాంగణంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి పలు ప్రాంతాల నుంచి వ్యాధిగ్రస్తులు విచ్చేసి, పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 108,104 సదుపాయాలతోపాటు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో ఏఓ అన్నపూర్ణరావు, డాక్టర్ సుజాత, కార్యదర్శి మధుమోహన్, నాయకులు లింగమనాయుడు, కుమారస్వామి, కృష్ణయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



దొరవారిసత్రం: ఏకొల్లులో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు



ఓజిలి: మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాసులు

అభివృద్ధి, సంక్షేమమే జగనన్న ధ్యేయం



వాములమిట్టలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

గూడూరురూరల్: అభివృద్ధి, సంక్షేమమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైఎస్సార్ సీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అన్నారు. గూడూరులోని వాములమిట్టలో రూ.9 లక్షలు జీజీఎంపీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయన్నారు. ఇందుకోసం ఒక్కొక్క సచివాలయానికి రూ.20 లక్షలు వంతున ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గూడూరు పట్టణ అభివృద్ధికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేశారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీని ఆదరించి, సీఎం జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, కే మీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, టీ శ్రీనివాసులు, కృష్ణప్రసాద్‌రెడ్డి, గోపీ యాదవ్, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.



వాకాడు: మాట్లాడుతున్న మేరిగ మురళీధర్

పథకాలపై అవగాహన కల్పించండి

వాకాడు: నాలుగున్నరేళ్లుగా జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఇంటింటా అవగాహన కల్పించాలని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ వలంటీర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వలంటీర్లుతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ మీకు కేటాయించిన 50 కుటుంబాల ప్రజలకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను అందిస్తూ సేవ చేసుకునే అదృష్టం వలంటీర్లకు దక్కిందన్నారు. వలంటీర్లు చేసిన సేవలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించారని, రానున్న రోజుల్లో మంచి జరుగుతుందన్నారు. మేలు జరిగిన ప్రతి కుటుంబం మరోసారి జగనన్నను ఆదరించాలని, ఆ దిశగా వలంటీర్లు కృషి చేయాలన్నారు.

నిర్లక్ష్యం వీడితే ప్రయాణం భద్రం



గూడూరులో అవగాహన ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, రవాణాశాఖ అధికారులు

గూడూరురూరల్: వాహనచోదకులు నిర్లక్ష్యం వీడితే ప్రయాణం భద్రంగా సాగుతుందని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సునీల్ తెలిపారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం రవాణాశాఖ ఆధ్వర్యంలో గూడూరు పాత బస్టాండ్ నుంచి ఆర్టీసీ డిపో వరకు నర్సింగ్ విద్యార్థులు, ఆటో డ్రైవర్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ డిపో వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఐ సునీల్ మాట్లాడుతూ సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, రోడ్డుపై హఠాత్తుగా ఆటోలను నిలపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు డ్రైవర్లు జాగ్రత్తలు పాటిస్తూ క్షేమంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీహరిబాబు, ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ నాగేశ్వరరావు

డ్రైవింగ్‌లో ఏకాగ్రత అవసరం

వెంకటగిరిరూరల్: డ్రైవర్లు ఏకాగ్రతగా ఉండాల్సిన అవసరం ఉందని, అప్పుడే రోడ్డు ప్రమాదాలు నివారణ సాధ్యమని సీఐ సంగమేశ్వరరావు అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో మంగళవారం గత నెల 15వ తేదీ నుంచి నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొని, ప్రసంగించారు. ఆర్టీసీ డ్రైవర్లు, సిబ్బంది ఒత్తిళ్లకు లోను కాకుండదన్నారు. కుటుంబ నిర్వహణలో భాగంగా ప్రతి కుటుంబంలో ఒడిదుడుకులు సహజంగానే ఉంటాయని, వాటికి లోను కాకూడదని సూచించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు తాను ఎళ్ల వేళలా అండగా ఉండనున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు సమన్వయంతో పనిచేసి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు. అనంతరం ఆర్టీసీ డిపో పరిధిలో రోడ్డు ప్రమాదాలు లేని ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మెకానిక్ ప్రభాకర్, సూపరిండెంటెండ్ నారాయణరావు, ఆర్టీసీ యూనియన్ నాయకులు రత్నం, జీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగంపై అవగాహన

నాయుడుపేట: పట్టణంలోని శ్రీవేమ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఓటుహక్కు వినియోగించడమే కాకుండా ఇతరులు సైతం ఓటుహక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. స్థానిక గురుకుల కళాశాల అధ్యాపకులు డాక్టర్ సతీష్‌కుమార్, మున్సిపల్ ఆర్ఐ షేక్ షాజహాన్, ప్రజా సత్తా వ్యవస్థాపకులు శోభన్ బాబు, కళాశాల కరస్పాండెంట్ టీ మనోహర్ రెడ్డి, ప్రిన్సిపల్ రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

పరామర్శ



సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి

వాకాడు: మండలంలోని వాళ్లిపాళెం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత పీ సుబ్బారెడ్డి మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను మంగళవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి ఈ సందర్భంగా మృతుడి సోదరులు వైఎస్సార్‌సీపీ నాయకులు పీ శశిరెడ్డి, కోదండరామిరెడ్డిని పరామర్శించి, ఓదార్చారు.

ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన సదుపాయాలు





సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రిలో రోగితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, చెంగాళమ్మ ఆలయంలో ఎమ్మెల్యే కిలివేటి, కలెక్టర్

సూళ్లూరుపేట: ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన సదుపాయాలున్నాయని, వీటిని పేదలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన సూళ్లూరుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో డాక్టర్లు అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. అన్ని వార్డుల్లోకి వెళ్లి రోగులతో ఆయన మాట్లాడి, వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. రక్త పరీక్షల గది, రక్త నిల్వకేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రుల్లో అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించామన్నారు. సూళ్లూరుపేట సీహెచ్‌సీలో మంచి క్వాలిఫైడ్ డాక్టర్లు, గైనిక్, ఆర్థో, పెడియాట్రిక్, జనరల్ సర్జన్, జనరల్ మెడిసిన్ డాక్టర్లుతో సూపర్ స్పెషాలిటీ స్థాయి వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. 30 పడకల ఆస్పత్రితో పాటు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. డీసీహెచ్ఎస్ ఆనంద మూర్తి, డాక్టర్లు లావణ్య, ద్రాక్షాయణి, ప్రసన్న, స్టీఫెన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

సూళ్లూరుపేట, తడ మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించారు. ఇరకందీవి, సూళ్లూరుపేట జెడ్పీ హైస్కూల్ లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, వసతులపై ఆరా తీశారు.

చెంగాళమ్మ సేవలో కలెక్టర్

సూళ్లూరుపేట చెంగాళమ్మ పరమేశ్వరిని తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ సహాయ కమిషనర్ వెంకటేశ్వర్లు వారికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి వేదపండితులు ఆశీర్వచనం పలికి, శేషవస్త్రం అందజేశారు.

చెంగాళమ్మకు వెండి గిన్నెల బహూకరణ



చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారికి నెల్లూరు జిల్లా కావలికి చెందిన భక్తుడు ఎస్ మల్లికార్జునరావు మంగళవారం రెండు వెండి తీర్థం గిన్నెలను (520 గ్రాములు) బహూకరించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు వాటిని అందజేశారు.

నేడు ఆరోగ్య సురక్ష

నాయుడుపేటటౌన్: పట్టణంలోని తుమ్మూరు వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్ ఆవరణలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష–2 వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక మంగళవారం తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అనారోగ్యంతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



సూళ్లూరుపేట రూరల్: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ చంద్రమౌళి

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని కొరిడి, దామరాయ, కడపత్ర, అటకానితిప్పలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ చంద్రమౌళి మంగళవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వసతులు, విద్యుత్ సరఫరా తదితర విషయాలపై ఆయన ఆరా తీశారు. దీంతో పాటు ప్రభుత్వ పాఠశాలు, అంగ్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వసతులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



చిల్లకూరు: కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐలు

పోలింగ్ కేంద్రాల తనిఖీ

చిల్లకూరు: మండలంలోని పోలింగ్ కేంద్రాలను సీఐ తనిఖీ చేశారు. రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన మేర వసతులు కల్పించాలని, అలాగే దివ్యాంగ ఓటర్లు నేరుగా చక్రాల కుర్చీలో వెళ్లేందుకు అవసరమైన ర్యాంపులు ఏర్పాటు చేసి, ఉన్నారా? లేదా అనే విషయాలపై నివేదికలను సిద్ధం చేసి, ఉన్నతాధికారులకు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆయన వెంట చిల్లకూరు ఎస్ఐ అంజిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

విజయగణపతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నాయుడుపేటటౌన్: పట్టణంలోని పిచ్చిరెడ్డితోపులో ఉన్న విజయగణపతి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు మంగళవారం రాత్రి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తగా వ్యవహరించిన వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ కార్యదర్శి కే వెంకటరమణారెడ్డి ఆయన సతీమణి రెడ్డి కార్పొరేషన్ అండ్ వెల్ఫేర్ సంస్థ డైరెక్టర్ కే సురేఖరెడ్డిని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. బుధవారం ఉదయం స్వామివారికి విశేష పూజలతోపాటు అష్టోత్తరశత కలశాభిషేకం, లక్ష్మీగణపతి హోమం, వేంకటేశ్వరస్వామివారి కల్యాణోత్సవం, మధ్యాహ్నం అన్నదానం, రాత్రి విజయగణపతి స్వామివారి నగరోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బీ మల్లికార్జునరెడ్డి, జీ రాజేష్ నాయుడు తెలిపారు.

బలవర్ధక ఆహారం రాగిజావ

చిల్లకూరు: విద్యార్థుల్లో ఉన్న నిసత్తువను పోగొట్టి రక్తహీనతను అధిగమించేలా చేసే రాగి జావ బలవర్ధకమైన ఆహారమని ఎంఈఓ సనత్‌కుమార్ తెలిపారు. మండలంలోని ఉడతావారిపాళెం ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం విరామ సమయంలో అందించే రాగి జావను ఆయన విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొంతమంది విద్యార్థులు రాగి జావ తాగడానికి విముఖత చూపగా వారికి రాగి జావ తాగడంతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. రాగి జావ తాగడంతో రక్త హీనతను అధిగమించడమే కాకుండా శరీరంలో చక్కెర స్థాయిని తగ్గుతుందని చెప్పారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వరలక్ష్మి, సీఆర్పీ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



రాగిజావ పంపిణీ చేస్తున్న ఎంఈఓ సనత్‌కుమార్

కండలేరులో 11.114 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం నాటికి 11.114 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 260 క్యూసెక్కులు, పిన్నేరు వాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, హైలెవల్ కాలువకు 120, లోలెవల్ కాలువకు 360 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.